

# డిగ్రీలో డిఫెన్స్, సెక్యూరిటీ కోర్సులు

- విమానయాన రంగంలో బోలెడు ఉపాధి అవకాశాలు
- అందుబాటులో వేలాది ఉద్యోగాలు
- త్వరలో ఉమ్మడి ప్రవేశ పరీక్షల తేదీలను ప్రకటిస్తాం
- డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా కోర్సు మెటీరియల్
- యూజీసీ తాజా నిబంధనల ప్రకారం వర్సిటీల్లో ఖాళీల భర్తీ
- ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ సిలబస్‌ను మార్చుతున్నాం
- డిగ్రీ చదివిన విద్యార్థులకు వెంటనే ఉద్యోగం దక్కేలా అప్రెంటిస్ విధానం
- ఆంధ్రప్రభ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

ఆంధ్రప్రభ

గురువారం 9- 1 - 2025

# డిగ్రీలో డిఫెన్స్, సెక్యూరిటీ కోర్సులు



●విమానయాన రంగంలో బోలెడు ఉపాధి అవకాశాలు ●అందుబాటులో వేలాది ఉద్యోగాలు●త్వరలో ఉమ్మడి ప్రవేశ పరీక్షల తేదీలను ప్రకటిస్తాం ●డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా కోర్సు మెటీరియల్ ●డిగ్రీ చదివిన విద్యార్థులకు వెంటనే ఉద్యోగం దక్కేలా అప్రెంటిస్ విధానం ● ఆంధ్రప్రభ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఉన్నతవిద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి

**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో** : విమానయాన రంగంలో వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నా అర్హులైన అభ్యర్థులు లభ్యం కావడం లేదని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టా రెడ్డి చెప్పారు. విస్తృతమైన ఉపాధి అవకాశాలున్న ఈ రంగంలో తెలంగాణ విద్యార్థులను తీర్చి దిద్దేందుకు డిగ్రీ స్థాయిలో ఏరోనాటికల్ కోర్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నామని ఆయన పేర్కొన్నారు.కొత్త విద్యా సంవత్సరంలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ (బీఏ)లో డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ కోర్సులను ప్రవేశ పెడుతున్నట్టు బాలకిష్టా రెడ్డి చెప్పారు.

ఈ కోర్సును 2025-26 విద్యా సంవత్సరం ఎంపిక చేసిన కళాశాలల్లో మాత్రమే ప్రారంభిస్తున్నామని ఆయన ఆంధ్రప్రభకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో చెప్పారు దేశంలో,తెలుగు రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటవు తున్నాయని ఇందులో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలున్నా అర్హులైన యువత అందు బాటులో లేరని చెప్పారు. నైపుణ్యం ఉన్న విమానాశ్రయ ఉద్యోగాల కోసం యువత కు విద్యాబోధన చేసి శిక్షణ ఇప్పిం చాలన్న ఆలోచన ఉన్నత విద్యా మండలి పరిశీలనలో ఉందని విద్యా శాఖను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో త్వరలో జరిగే ఉన్నత స్థాయి సమావేశంలో చర్చించి ఈ రంగంలో కోర్సులను ప్రారంభించేందుకు చర్యలు తీసు కుంటున్నామని ఆయన పేర్కొన్నారు. నల్సార్ విశ్వ విద్యాలయంలో తాను పనిచేసిన సమయంలో డిఫెన్స్,ఏరో స్పేస్ కు సంబంధించిన న్యాయ కోర్సులను ప్రారంభించానని ఈ కోర్సులకు విశేష ఆదరణ లభించిందని గుర్తు చేశారు. సమాజ అవసరాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని

డిగ్రీ,పీజీ తో పాటు ఇంజనీరింగ్ సిలబస్ ను పూర్తి స్థాయిలో మార్చాలన్న ప్రతిపాదన పరిశీలనలో ఉందని యూజీసీ,ఏఐసీటీఈ నిబంధనలు వారి మార్గదర్శకాలను అనుసరించి సిలబస్ లో మార్పులు చేర్పులు చేపడతామని బాలకిష్టా రెడ్డి చెప్పారు. డిగ్రీ,పీజీ విద్యార్థులకు ఉచితంగా కోర్సు మెటీరియల్ ను అందజేసే ప్రతిపాదన కూడా ఉన్నత మండలి పరిశీలనలో ఉందని చెప్పారు.గ్రామీణ,మండల, యోజకవర్గ స్థాయిలో డిగ్రీ,పీజీ కోర్సులను చదువుతున్న విద్యార్థులు పరీక్షల సమయంలో గైడ్లు,టెస్ట్ పేపర్లు చదివు తున్నారని అయితే విద్యార్థులను వీటి నుంచి దూరం చేసి తాము ఎంపిక చేసుకున్న కోర్సుల్లో పరి జ్ఞానం పెంచుకు నేందుకు వీలుగా కోర్సు మెటీరియల్ ను రూపొందించి అం దుబాటులోకి తీసుకురానున్నామని ప్రకటించారు .పీడీఎఫ్ పద్ధతిలో ఈ కోర్సు మెటీరియల్ ను ఉన్నత విద్యా మండలి, ఆయా విశ్వ విద్యాలయాల వెబ్ సైట్ లో అందు బాటులో ఉంచుతామని విద్యార్థులు వాటిని డౌన్ లోడ్ చేసు కుని ప్రింట్లు తీసుకుని చదువు కోవచ్చని ఆయన తెలిపారు. కోర్సు మెటీరియల్ రూపొందించేందుకు నిష్ణాతులైన అధ్యా పకులతో సమాలోచనలు జరుపుతున్నామని ఆయన చెప్పారు.

## ప్రవేశ పరీక్షల తేదీలపై త్వరలో నిర్ణయం

ఇంజనీరింగ్,అగ్రికల్చర్,ఫార్మసీ తో సహా ఈసెట్,ఎడ్ సెట్ ,లాసెట్, ఐసెట్,పీజీ ఈసెట్ వంటి ప్రవేశ పరీక్షల నిర్వహణ తేదీల విషయంలో నిర్ణయం తీసుకుని ప్రకటి స్తామని చెప్పారు.పరీక్షలు నిర్వహించే తేదీల వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతిపాదించామని ఫైలుపై సీఎం ఆమోద ముద్ర పడిన వెంటనే తేదీల వివరాలను ప్రకటి స్తామని బాలకిష్టా రెడ్డి చెప్పారు. రాష్ట్రంలోని 11 విశ్వ విద్యాల యాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టుల భర్తీకి ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందన్నారు. యూజీసీ తాజాగా ప్రకటించిన మార్గదర్శకాలకు లోబడి ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంటుందన్నారు.

వర్సిటీల్లో అధ్యాపలకుల ఖాళీల భర్తీకి అనుసరిం చాల్సిన విధానంపై ప్రభుత్వం అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం ఉపకులపతి ఘంటా చక్రపాణి నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటీ అధ్యయనం చేస్తోందని ఇందుకు సంబంధించిన నివేదిక త్వరలోనే ప్రభుత్వానికి అంద జేస్తామని బాలకిష్టా రెడ్డి చెప్పారు. వర్సిటీల్లో అధ్యాపకుల ఖాళీల భర్తీ ఎంతో అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. యూజీసీ నిబంధనల ప్రకారం ఇంజనీరింగ్,డిగ్రీ,పీజీ ఇతర కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులకు త్వరితగతిన ఉపాధి అవకాశాలు లభ్య మయ్యేలా రెండు,మూడు నెలల పాటు (అప్రెంటిస్) శిక్షణ ఇవ్వాలన్న నిర్ణయానికి వచ్చామని ఈ ప్రక్రియకు త్వరలోనే శ్రీకారం చుడుతామని ఆయన పేర్కొన్నారు.

## పరిశ్రమలతో అనుసంధానం

ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు పరిశ్రమ లతో ఎన్నో అవసరాలు ఉంటాయని వర్సిటీలు,కళాశా లలను పరిశ్రమలతో అనుసంధానం చేసేందుకు చెన్నయ్ ఐఐటీ ఆధ్వర్యంలో మంగళవారం మేధో మధనం నిర్వహించామని ఈ సదస్సుకు జేఎన్టీయూలో పనిచేస్తున్న అన్ని విభాగాల అధ్యాపకులతో పాటు ఈ విశ్వ విద్యాల యానికి అనుబంధగా పనిచేస్తున్న ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకులను కూడా ఆహ్వానించామని పేర్కొన్నారు. పరిశ్రమలు ఆశిస్తున్నా కోర్సులేంటి? వారికి ఎటువంటి కోర్సులు చదివిన విద్యార్థులు అవసరమన్న అంశాన్ని చర్చించామని తెలిపారు. జేఎన్టీయూ లో పనిచేసే అధ్యాపకులకు బకాయిపడ్డ యూజీసీ సవరణ వేతనాల బకాయిలు రూ 23 కోట్లను విడుదల చేశామని బోధనేతర సిబ్బంది కి కూడా ఈ బకాయిలను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని బాలకిష్టా రెడ్డి ప్రకటించారు.